ప్రతి పల్లెనూ శుభ్రంగా తీర్చిదిద్దాలి

- జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్
- గోపాల్‌నగర్‌లో, బండనాగారంలో పల్లె ప్రకృతి వనం, నర్సరీల పరిశీలన

పల్లెప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

బచ్చన్నపేట, ఏప్రిల్ 20 : ప్రతి పల్లె పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ సూచించారు. శనివారం ఆయన మండలంలోని గోపాల్‌నగర్, బండనాగారం, బచ్చన్నపేట గ్రామాలను సందర్శించారు. గోపాల్‌నగర్‌లో ఉపాధి పనులు పరిశీలించడంతో పాటు పల్లెప్రకృతి వనం, నర్సరీలను, అదే విధంగా బండనాగారంలో పల్లెప్రకృతి వనం, నర్సరీని పరిశీలించారు. అంతకు ముందు ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ప్రతి ఊరును శుభ్రంగా, ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా పంచాయతీలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో ఉపాధి కూలీల సంఖ్య పెంచాలన్నారు. కార్యక్రమంలో జనగామ డీఆర్డీవో మొగులప్ప, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, ఎంపీడీవో రఘురామకృష్ణ, ఏపీవో కృష్ణ, పీఆర్ ఏఈ శ్రీనివాస్, కార్యదర్శులు భరత్, కవిత, అనిల్‌రాజ్, ఈసీ జగదీశ్, టీఏ కరుణాకర్, ఫీల్డు అసిస్టెంట్లు రామకృష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసుగెత్తారు

- బీఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్‌కు తరలిరావాలి
- వరంగల్ పార్లమెంట్ పాలకుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జి శ్రీనివాస్

మాట్లాడుతున్న పాలకుర్తి ఇన్‌చార్జి శ్రీనివాస్

పాలకుర్తి, ఏప్రిల్ 20 : కాంగ్రెస్ నాలుగు నెలల పాలనలో ప్రజలు విసుగెత్తిపోయారని వరంగల్ పార్లమెంట్ పాలకుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జి మెట్టు శ్రీనివాస్ అన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు.. శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మారేపల్లి సుధీర్‌కుమార్ ఈ నెల 22న హనుమకొండలోని వరంగల్ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తున్నారని, కాగా, పార్టీ నాయకులు కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాస్ రావు, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎల్లయ్య, బీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ పురుషోత్తం, పట్టణ కార్యదర్శి కృష్ణ, శ్రీనివాస్, మల్లేశ్ గౌడ్, రవివర్మ, కొండయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి : ఎంపీపీ

మాట్లాడుతున్న ఎంపీపీ రడపాక సుదర్శన్

జఫర్‌గడ్, ఏప్రిల్ 20 : మండలంలోని ఆయా శాఖ అధికారులు సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీపీ రడపాక సుదర్శన్ సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మండల సభలో ఆయన మాట్లాడుతూ మండల అధికారులు ప్రజా ప్రతినిధులకు అందించిన సహకారం అభినందనీయమన్నారు. ప్రసుత్తం ప్రత్యేకాధికారుల పర్యవేక్షణలో గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కోరారు. జడ్పీటీసీ బేబీ, ఎంపీడీవో సురేశ్, తహసీల్దార్ ఆంజనేయులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227

ఆదిత్య శ్రీ రియాల్టర్స్ & డెవలపర్స్
★మీకు సంబంధించిన ఖాళీ స్థలాలను గానీ, ఇళ్ళ స్థలాలను గానీ, వ్యవసాయ స్థలాలను గానీ మాకు డెవలప్‌మెంట్‌కి ఇవ్వండి మీరు ఆశించినంత పొందండి సంప్ర: 9394326111, 7981174745.
NTW-323040

CHANGE OF NAME
★I, Aluvala Ilaiah S/o Chandraiah, Age 38 years, Occ: Teacher, Pedda Mupparam Village, Danthalpally Mandal, Mahabubabad District of Telangana State-506324, have changed/corrected my name from ALUVALA ILAIAH to "ALUVALA BHARGUV CHANDRA" for all my records purposes.
NT-2336

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

డాక్యుమెంట్స్ పోయినవి
నేను అనగా బజ్జూరి లక్ష్మి C/o గ్రా॥ తిడుగు. నాకు శివనగర్ (వరంగల్)లో ఇల్లు ఉన్నది. ఇ.నెం. 16-9-273/1, డా.నెం. 5730/07 ఇట్టి ఒరిజినల్ డాక్యుమెంట్స్ జఫర్‌గడ్ నుంచి హన్మకొండకు వెళ్ళే దారిలో ఎక్కడో పోయినవి. కావున దొరికిన వారు వెంటనే క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
Call: 9502593647

మహిళలకు శుభవార్త
★గిజుబాయ్ సెట్విన్ వారి 10 రోజుల వేసవి PPTTC ట్రైనింగ్ ప్రోగ్రాం. ప్లేవే మెథడ్ బోధన. లిమిటెడ్ సీట్లు, Govt. Certificate. 100% Job Placement అవకాశం. Offordable Fee. తేదీలు: 2, మే నుండి 11, మే వరకు. సెల్: 7382733795, హనుమకొండ.
NTW-000

శ్రీకృష్ణ ఆయుర్వేదిక్ క్లినిక్ & మెడికల్ స్టోర్స్
★ కన్సల్టేషన్ సమయం: ప్రతి రోజు సా॥ 5 గం.ల నుండి 8.30 ని.ల వరకు మరియు ప్రతి ఆదివారం ఉ॥ 10 గం.ల నుండి రా॥ 8.30 ని.ల వరకు.
Dr. A. APARANJI MD (Ayu),
Cell: 8106820311, 9676729606
NTW-000

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

HEALTH CARE
★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం క్యాన్సర్ పేషంట్స్ కొరకు అవసరమగు 24 గం॥ల సేవలు అందించబడును. సంప్ర॥ 6281476205, 9440325526
KMM_11634

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

నర్మెట : బొమ్మకూర్ ఐకేపీ సెంటర్లలో నీటమునిగిన ధాన్యం రాశులు

స్టేషన్ ఘన్‌పూర్ : నేలకొరిగిన మక్కజొన్న చూపిస్తున్న రైతు శ్రీనివాస్

శివునిపల్లిలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న డీసీఎస్‌వో రోజారాణి

బచ్చన్నపేట: బండనాగారంలోని కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యం

అకాల వర్షం.. ఆందోళనలో అన్నదాతలు

అపార నష్టం..

- కొనుగోలు కేంద్రాలు, మార్కెట్‌లో తడిసిన ధాన్యం రాశులు
- పలు చోట్ల పిడుగులతో కాలిన చెట్లు
- ఆగమైన రైతులు

నర్మెట, ఏప్రిల్ 20 : అకాల వర్షానికి రైతన్నలు ఆగమాగమయ్యారు. మండల కేంద్రం తోపాటు వెల్దండ, కన్నెబోయినగూడెం, మచ్చుపహాడ్, హన్మంతాపురం, బొమ్మకూర్, మల్కపేట గ్రామాల్లోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు తడిసిముద్దయ్యాయి. టార్పాలిన్ కవర్లు లేక రైతులు ఇబ్బందులు పడ్డారు. అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : మండలంలోని లింగాలఘనపురం, నెల్లుట్ల, పటేలుగూడెం, వడిచర్ల, వనపర్తి, నేలపోగుల, కుందారం, కిష్టగూడెం గ్రామాల్లో చిరు జల్లులు పడ్డాయి. ఆయా గ్రామాల్లోని రైతులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. ధాన్యం రాసులపై టార్పాలిన్ కవర్లు కప్పడంతో ప్రమాదం తప్పింది. నేపోగులలో నకిర్తి యాదగిరి ఇంటి సమీపంలోని కొబ్బరి చెట్టుపై పిడుగు పడి కాలిపోయింది.

జఫర్‌గఢ్ : కూనూరులో పిడుగు పాటుకు గురైన వేప చెట్టు

బచ్చన్నపేట : పాఠశాలలో విరిగిన చెట్టు

బచ్చన్నపేటలో

బచ్చన్నపేట : మండలంలో బండనాగారం, లక్ష్మాపూర్, బండనాగారం, కేశిరెడ్డిపల్లి, కట్కూర్ గ్రామాల్లో శనివారం వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసింది. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సాల్వాపూర్‌లో ప్రభుత్వ పాఠశాలలోని ఈదురు గాలులకు చెట్టు విరిగిపడింది. ప్రభుత్వం తడిసిన ధాన్యంను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

స్టేషన్ ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : మండలంలో శనివారం సుమారు మూడు గంటల పాటు వర్షం కురిసింది. తాటికొండ గ్రామంలో 37 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. మండలంలో ఇప్పటికే 80 శాతం వరకు వరికోతలు జరిగాయని, వర్షం కురిసిన ప్రాంతాల్లో వరి కోతలు కాకపోవడంతో మండలంలో ఎలాంటి పంట నష్టం జరగలేదని మండల వ్యవసాయాధికారి చంద్రన్‌కుమార్ తెలిపారు. చాగల్లు గ్రామంలో శ్రీనివాస్ రైతుకు సంబంధించిన మక్కజొన్న చేను నేలవాలింది. శివునిపల్లి, ఘన్‌పూర్, చాగల్లు, తాటికొండ గ్రామాల్లో అధికంగా వర్షం కురిసినట్లు తెలిపారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో కురుస్తున్న వర్షం

చిల్పూరులో..

చిల్పూరు : మండల కేంద్రంలోని చిన్నపెండ్యాల, నష్కల్, రాజవరం, చిల్పూరు, వెంకటాద్రిపేట, మల్కాపూర్, పల్లగుట్ట, లింగంపల్లి, కిష్టాజిగూడెం గ్రామాల్లో వర్షం కురిసింది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు తడిసి ముద్దయ్యాయి. పల్లగుట్టలో తడిసిన ధాన్యంను కొనుగోలు చేసేలా అధికారులతో మాట్లాడుతానని మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు రైతులకు హామీ ఇచ్చారు.

పిడుగు పాటు కాలిన తాటి చెట్టు, వేప చెట్టు..

జఫర్‌గఢ్ : మండలంలోని తిమ్మంపేట, కూనూరు గ్రామాల్లో శనివారం పిడుగు పాటుకు తాటి, వేప చెట్టు కాలిపోయాయి. మండలంలోని తిమ్మంపేట, కూనూరు గ్రామాల్లో శనివారం ఉరుములతో కూడిన వర్షం పడింది. ఈ క్రమంలో తిమ్మంపేటలోని రోడ్డు పక్కనే ఉన్న మర్రి చెట్టుపై ఉన్న తాటిచెట్టుపై పిడుగు పడడంతో మంటలు ఏర్పడ్డాయి. మండలంలోని కూనూరులో యాదనాల కొంరెల్లికి చెందిన వ్యవసాయ బావి వద్ద వేప చెట్టుపై పిడుగు పడడంతో చెట్టు పూర్తిగా కాలిపోయింది. పిడుగు పాటుతో ఎలాంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరుగకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

తడిసిన ధాన్యం కొంటాం

డీసీఎస్‌వో రోజారాణి

స్టేషన్‌ఘన్‌పూర్/ చిల్పూరు, ఏప్రిల్ 20 : అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి సూచించారు. మండలంలోని శివునిపల్లి, పల్లగుట్ట గ్రామాల్లో శనివారం కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యం బస్తాలను పరిశీలించారు. రైతులు అధైర్యపడొద్దన్నారు. జిల్లాలో నేటి వరకు 24,423 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 4,382 మంది రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు తెలిపారు. చిన్నపెండ్యాలలోని మీనాక్షి రైస్ మిల్లులో ధాన్యం దిగుమతులను పరిశీలించారు. డీటీ సీఏస్ శ్రీనివాస్, దేవ, మాధవరెడ్డి, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

మీనాక్షి రైస్ మిల్లులో ధాన్యం దిగుమతులను పరిశీలిస్తున్న జిల్లా పౌరసరఫరాల అధికారి రోజారాణి

రూ.3లక్షల నగదు సీజ్

కొడకండ్ల, ఏప్రిల్ 20: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని మొండ్రాయి గిర్నితండ వద్ద నిర్వహిస్తున్న చెక్‌పోస్టులో శనివారం ఒరిస్సా రాష్ట్రం బాలేశ్వర్ గ్రామానికి చెందిన రాకేశ్ కుమార్ హైదరాబాద్ నుంచి తిరుమలగిరి టాటా ఎస్‌లో వెళ్తున్న క్రమంలో గిర్నితండా చెక్‌పోస్టు వద్ద తనిఖీ చేశారు. తనిఖీలో రూ. 3 లక్షల నగదుకు ఎటువంటి పత్రాలు లేకపోవడంతో సీజ్ చేసినట్టు సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రావణ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా తనిఖీలు చేయాలి

స్టేషన్ ఘన్‌పూర్, ఎప్రిల్ 20 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల పర్యవేక్షణ టీంలతో ఎన్నికల ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ దిలీబన్ (ఐఆర్ఎస్) శనివారం ఆర్డీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా మద్యం రవాణా కాకుండా ముమ్మరంగా తనిఖీలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీపీ ఆర్ భీంశర్మ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఎం ఉమ, రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్‌శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

గురుకులంలో సీట్లు సాధించిన విద్యార్థులు

రఘునాథపల్లి, ఏప్రిల్ 20 : మండలంలోని మంగళిబండతండా ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదుతున్న ఐదుగురు విద్యార్థులు గురుకులంలో సీట్లు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ 12మంది విద్యార్థులు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష రాయగా, గుగులోత్ శాన్వి, నునావత్ శ్రావణి, బీ లోహిత, గుగులోత్ నందిని, ఏ సంజయ్ ప్రతిభ చూపి, 5వ తరగతికి ఎంపిక కయ్యారు. కాగా, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

'కాంగ్రెస్ పార్టీని బొందపెట్టాలి'

మాచర్ల బాబు

దేవరుప్పుల, ఏప్రిల్ 20 : పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలంతా ఒక్కటై కాంగ్రెస్ పార్టీని బొందపెట్టాలని బీఆర్ఎస్ ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు మాచర్ల బాబు సూచించారు. మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ కోటి 85 లక్షల జనాభా ఉన్న మాదిగలకు ఒక్క ఎంపీ సీటు కూడా ఇవ్వకుండా విస్మరించడం వెనుక సీఎం రేవంత్‌రెడ్డికి తమపై ఉన్న ద్వేషాన్ని తెలియజేస్తుందన్నారు. మరోవైపు సబ్బండ వర్గాలు మాదిగల పక్షాన నిలిచి కాంగ్రెస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే రాష్ట్రంలో మాదిగలకు కేసీఆర్ అందించిన దళిత బంధు నిలిపేసి, మరింత పేదరికంలోకి నెట్టారని విమర్శించారు.

'రేవంత్‌రెడ్డికి గుణపాఠం చెప్తాం'

బచ్చన్నపేట, ఏప్రిల్ 20 : మాదిగలకు ఎంపీ సీటు ఇవ్వని సీఎం రేవంత్‌రెడ్డికి గుణపాఠం చెప్తారని వైఎస్సార్‌సీపీ జిల్లా నేత బొడ్డు ప్రవీణ్ అన్నారు. శనివారం మాదిగలకు కాంగ్రెస్ ఒక్క ఎంపీ సీటు కేటాయించకపోవడంపై కాంగ్రెస్‌కు చెందిన మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సిములు ఒక్కరోజు దీక్ష చేయగా, నర్సిములును దవాఖానలో ప్రవీణ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన మాదిగలకు కాంగ్రెస్ ఎంపీ సీటు కేటాయించకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా సీఎం పునారాలోచించి ఎంపీ సీట్లు కేటాయించకపోతే ఎన్నికల్లో గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

చిల్పూరు,ఏప్రిల్ 20 : మండలంలోని మల్కాపూర్‌లోని పీహెచ్‌సీని శనివారం డీఎంహెచ్‌వో హరీశ్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీలోని రికార్డులను పరిశీలించారు. సిబ్బంది ఉమ, సంధ్య పాల్గొన్నారు.

కడుపు నొప్పి చికిత్సకు పోతే.. స్కానింగ్ తీయరట..!

- ప్రైవేట్‌కు వెళ్లాలని సూచించిన జిల్లా ప్రధాన దవాఖాన వైద్యులు
- సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఓ యువకుడి ఆవేదన

సల్ల మహేశ్

జనగామ, ఏప్రిల్ 20 (నమస్తే తెలంగాణ) : కడుపు నొప్పి చికిత్సకు జిల్లా ప్రధాన వైద్యశాలకు వెళ్లిన తనను ప్రైవేట్‌లో స్కానింగ్ తీసుకొని రావాలన్న వైద్యులు, సిబ్బంది తీరుపై ఓ యువకుడు ఆవేదన వ్యక్తం చేశాడు. పేదలు, సామాన్యులు వైద్యానికి వస్తే పట్టించుకోరా? అంటూ పట్టణానికి చెందిన సల్ల మహేశ్ అనే యువకుడి సోషల్ మీడియాలో చేసిన పోస్టు వైరల్‌గా మారింది. కడుపునొప్పి బాధతో జిల్లా వైద్యశాలకు వెళితే పరీక్షించిన డాక్టర్లు స్కానింగ్ తీయించుకొని రావాలని సూచించారు. దీంతో 12గంటలకు దవాఖానలోని స్కానింగ్ సెంటర్ వద్దకు వెళ్లే సరికే తాళం వేసి ఉందన్నారు. ఇదేంటని అక్కడి సిబ్బంది అడిగితే మా డ్యూటీ ఉదయం 9నుంచి 10 గంటల వరకే అంటూ స్కానింగ్ తీసేందుకు నిరాకరించడంతోపాటు ప్రైవేట్‌లో తీయించుకోండి అంటూ ఉచిత సలహా కూడా ఇచ్చారని ఆ యువకుడు ఆవేదన వ్యక్తం చేశాడు. పేద ప్రజలకు వైద్య సేవలు అందించే మానవతా దృక్పథాన్ని కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేను కోరారు. నెలకోసారి అధికారులు, ప్రజాప్రతినిధులు దవాఖానను సందర్శించి పేదలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించాలని కోరారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా అన్ని రాజకీయ పార్టీలు కలిసికట్టుగా ముందుకు రావాలని, డాక్టర్లు రోగులకు అక్కున చేర్చుకోవాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

చిల్పూరు, ఏప్రిల్ 20 : కరుణాపూర్ బస్టాప్ సమీపంలో లారీ, ఆటో ఢీకొని ఆటో డ్రైవర్ మృతి చెందిన ఘటన చోటుచేసుకున్నట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు. మండలంలోని కరుణాపూర్‌లోని బస్టాప్ సమీపంలో శనివారం రాత్రి అలిపూర్, తిమ్మపేంటకు చెందిన కొండోజు మురళి (27) అనే ఆటో డ్రైవర్ హనుమకొండ వైపు వెళ్తుండగా ఓ లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో మురళి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

జనగామ రూరల్, ఏప్రిల్ 20 : మండల పరిధిలోని పలు గ్రామాల్లో అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ భిక్షం డిమాండ్ చేశారు. అడవికేశవాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ప్రభుత్వం ప్రజా సమస్యలను తీర్చకుంటే ఆందోళనలు తప్పవన్నారు.

బెల్టుషాపుపై టాస్క్‌ఫోర్స్ దాడి

మద్యం పట్టివేత

బచ్చన్నపేట, ఏప్రిల్ 20 : మండల కేంద్రంలోని ఓ బెల్టుషాపులో అక్రమంగా విక్రయిస్తున్న మద్యాన్ని శనివారం సాయంత్రం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. మండల కేంద్రంలోని గాంధీ వెనుక ఉన్న సుధాకర్ ఇంట్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ ఇంటిపై దాడి చేశారు. అందులో సుమారు రూ.22,310 వేల విలువ గల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

కత్తితో తండ్రిపై కొడుకు దాడి

నర్మెట, ఏప్రిల్ 20 : మద్యం మత్తులో భార్యతో గొడవ పడుతుండగా, అడ్డుపడిన తండ్రితోపాటు మరో వ్యక్తిపై కత్తితో దాడి చేసిన ఘటన మండలంలోని మాన్‌సింగ్ తండాలో శుక్రవారం రాత్రి జరిగింది. స్థానికులు, పోలీసుల తెలిపిన ప్రకారం.. మాలోత్ భిక్షపతి భార్య జ్యోతితో గొడవపడేవాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి భిక్షపతి భార్యతో గొడవపడుతుండగా, భిక్షపతి తండ్రి హరిచంద్రు గమనించి ఎందుకు గొడపడుతున్నారని అడ్డుకునే ప్రయత్నం చేశాడు. దీంతో హరిచంద్రుపై కత్తితో దాడి చేయగా, అతడి ఎడమభుజంపై తీవ్ర గాయమైంది. ఆపేందుకు ప్రయత్నించిన అదే తండాకు చెందిన అంగోత్ మోతీరాంపై కూడా కత్తితో దాడి చేశాడు. స్థానికులు పోలీసులకు సమాచారమందించగా క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. కుమారుడిపై హరిచంద్రు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ యాదవ్ తెలిపారు.

ఆర్థిక సాయం

జనగామ రూరల్ : జిల్లా కేంద్రంలోని సెయింట్‌పాల్స్ హైస్కూల్ ఉపాధ్యాయుడు చొప్పరి గణేశ్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన కుటుంబానికి పాఠశాల యాజమాన్యంతోపాటు పలువురు పాఠశాలలో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆర్థిక సాయమందించారు. పాఠశాల యాజమాన్యం రూ.2లక్షలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, మిత్రులు రూ.3 లక్షలు పిల్లల పేర ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు.

బచ్చన్నపేటలో చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న డీసీపీ సీతారాం

చెక్‌పోస్టు తనిఖీ

బచ్చన్నపేట, ఏప్రిల్ 20 : మండల కేంద్రంలోని గోపాల్‌నగర్ చౌరస్తాలో పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల చెక్‌పోస్టును శనివారం జనగామ డీసీపీ సీతారాం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని సూచించారు. ఎన్నికలు అయ్యేదాకా ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. కార్యక్రమంలో జనగామ ఏసీపీ అంకిత్, ఎస్సై సతీశ్ తదితరులు ఉన్నారు.

బీరప్ప పండుగకు ఆహ్వానం..

బచ్చన్నపేట, ఏప్రిల్ 20 : మండలంలోని కేశిరెడ్డిపల్లిలో ఈ నెల 29న నిర్వహించనున్న బీరప్ప కల్యాణానికి హాజరుకావాలని కుర్మ సంఘం నేతలు.. రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు రమణారెడ్డికి శనివారం ఆహ్వానించారు. కార్యక్రమంలో కుర్మ సంఘం అధ్యక్షుడు కనుకయ్య, టైలర్స్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తిరుపతి, ఎంపీటీసీ వేణుగోపాల్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు హరిప్రసాద్, భాస్కర్‌గౌడ్, తిర్మల్ రెడ్డి, ప్రతాపరెడ్డి ఉన్నారు.

సివిల్ ర్యాంకర్‌కు సన్మానం

ప్రణయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న డాక్టర్ సుగుణాకర్‌రాజు

రఘునాథపల్లి, ఏప్రిల్ 20 : సివిల్స్‌లో ర్యాంక్ సాధించిన మండల కేంద్రానికి చెందిన కొయ్యడ ప్రణయ్‌కుమార్‌ను జనగామ ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ సుగుణాకర్‌రాజు శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత కుటుంబంలో పుట్టి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని అత్యున్నత స్థాయికి ఎదగడం అభినందనీమన్నారు.

భూ అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

కలెక్టర్‌కు భారత్ టీ సొసైటీ ప్రతినిధుల వినతిపత్రం

జనగామ, ఏప్రిల్ 20 (నమస్తే తెలంగాణ) : చేనేత కార్మిక సంఘం సభ్యుల ద్వారా కళ్లెం రోడ్డులోని 314 సర్వేనంబర్‌లో కొనుగోలు చేసిన 12ఎకరాల స్థలంలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని భారత్ టీ సొసైటీ ప్రతినిధులు శనివారం కలెక్టర్ రిజ్వాన్ షేక్ బాషాకు వినతిపత్రం అందజేశారు. 1989లో భారత్ టీ సొసైటీ కార్యవర్గం పేరిట కొనుగోలు చేసి సభ్యుల పేరిట రిజిస్ట్రేషన్ చేసేందుకు వీలుగా 12ఎకరాల భూమిని జనగామ తహసీల్దార్‌కు స్వాధీన పరిచామని పేర్కొన్నారు. ఇందులో 252మందికి మాత్రమే పట్టాలు ఇచ్చినా.. ఇంకా 22 మందికి పట్టాలు ఇవ్వలేదని కలెక్టర్‌కు వివరించారు. ఇందులో 274మంది చేనేత కార్మికుల